క్లుప్తంగా

మనఊరు-మనబడి పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న జెడ్పీసీఈవో

బెల్లంపల్లి: బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల ఉన్నత పాఠశాలలోజరుగుతున్న మనఊరు -మనబడి అభివృద్ధి పనులను జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన పనులను నిశితంగా పరిశీలించిన ఆయన నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. నిర్ధేశించిన గడువు వరకు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సీఈవోను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహేశ్వరరావు, మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు మురళి, చాంద్‌పాషా, కోమల తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్టివల్



తల్లిదండ్రులతో విద్యార్థులు

మంచిర్యాలఅర్బన్: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ ఫెస్టివల్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోబిన్ మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రులను పూజించుకోవటం ఎంతో అదృష్టమన్నారు. కార్యక్రమంలో ఏవో విలాస్, పీఈటీ రాజేందర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోరం లేక మండల సభలు వాయిదా

భీమారం: సభ నిర్వాహణకు అవసరమైన కోరం సభ్యులు హాజరు కానందునా భీమారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం ప్రకటించారు. ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహించనుండగా, సభ్యులు రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

చెన్నూర్‌రూరల్: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో టి.శ్రీనివాస్ తెలిపారు. సమావేశం నిర్వహించే తేదీని తరువాత ప్రకటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

'ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి'

మంచిర్యాలటౌన్: నీతి నిజాయతీగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఆయన తనయుడు నడిపెల్లి విజిత్‌రావుపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలను చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లపు తిరుపతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేపై ఇష్టారీతిన మాట్లాడితే బీఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని, గుండా రాజకీయాలను కాంగ్రెస్ నేతలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, వార్డు కౌన్సిలర్లు పోరెడ్డి రాజు, మెరుగు మహేశ్వరి, సుదమల్ల హరికృష్ణ, అంకం నరేశ్, ప్రకాశ్ నాయక్, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గరిగంటి సరోజ, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయం ప్రారంభం



ప్రారంభిస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి సోమన్న

చెన్నూర్: నియోజకవర్గకేంద్రంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ బెజ్జంకి అనిల్‌కుమార్ ప్రారంభించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో వచ్చేది వైఎస్సార్ తెలంగాణ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నగేశ్‌నేత, జిల్లా అధ్యక్షుడు సతీశ్, ధర్మపురి ఇన్‌చార్జి ప్రేమ్‌సాగర్, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పద్మ, జిల్లా కార్యదర్శి ప్రభుదేవ్, మహిళా అధ్యక్షురాలు కల్పన, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో మహిళల చట్టాలపై, హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పలువురు పేర్కొన్నారు.



వివిధ వేషధారణలో విద్యార్థినులు

కోటపల్లి: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వెంచపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను సర్పంచ్ రాజుబాయి అందజేశారు. మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం స్వప్న, ఎస్ఎంసీ చైర్మన్ రమేశ్, అంగన్‌వాడీ టీచర్ సవిత, నాయకులు పాపయ్య, సోమేశ్వర్, రాజన్న పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు రంగాల్లో విజయం సాధించిన మహిళలు, వీరనారుల వేషధారణలో ప్రదర్శనలు ఇచ్చారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రమేష్, ఉపాధ్యాయులు పుష్పలత, శాంకరి, కృష్ణగోపాల్‌రావు, అనసూర్య, అర్చన, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు పలు పాఠశాలల్లో ముందస్తు హోలీ నిర్వహించారు.

తాండూర్: మండలంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్, కిష్టంపేట గ్రామపంచాయతీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మమత మహిళల ప్రత్యేకతను వివరించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం కిష్టంపేట సర్పంచ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, శాంత, లీల, విజయ, విజయలక్ష్మి, తల్లులు, కిశోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: చెన్నూర్‌లోని ఫకీర్‌వాడ, దుబ్బగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నవాజోద్దీన్, కౌన్సిలర్ వేముల శారద, కో ఆప్షన్ సభ్యురాలు షెమా బేగం, అంగన్‌వాడీ టీచర్లు విజయ, రజియా పాల్గొన్నారు.

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని మార్క్స్‌భవన్‌లో సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.



కోటపల్లి: వెంచపల్లిలో...



బహుమతులు అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



తాండూర్: మాట్లాడుతున్న సూపర్ వైజర్ మమత

వసతుల కల్పనకు నిధులు

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



దండేపల్లి: భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

దండేపల్లి/మంచిర్యాలటౌన్/లక్సెట్టిపేట: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండలం చింతపల్లిలో రూ.5లక్షల సీడీఎఫ్ నిధులతో చేపట్టే ఐకేపీ భవన్‌తో పాటు, దండేపల్లిలో రూ.20లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో అంగన్‌వాడీ కేంద్రం 2, ఆధునీకీకరణ పనులకు, ద్వారకలో 25లక్షల నిధులతో చేపట్టే పల్లెదవాఖాన మరమ్మతు పనులను సోమవారం ప్రారంభించారు. అనంతరం లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్‌లో డీఎంఈటీ నిధులతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. జిల్లా కేంద్రంలోని 5వ వార్డు సాయికుంటలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తుంగ మొక్కలు తొలగించండి?

అటెన్షన్ ప్లీజ్..



భీమారం: మండల కేంద్రం నుంచి తాళ్లగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో గల వాగులో తుంగ మొక్కలు మొలిచి నీటి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. దీంతో వాగు నీరు పొలాలకు సక్రమంగా అందడం లేదని రైతులు వాపోతున్నారు. తుంగను వెంటనే తొలగించాలని కోరుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రజలు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని వాగులో పెరిగిన తుంగను తొలగించాలని వేడుకుంటున్నారు.

సంబంధిత అధికారి : శ్రీనివాస్, ఎంపీడీవో ఫోన్ నంబర్ : 9866920530

ఘనంగా బ్రహ్మోత్సవాలు



రామకృష్ణాపూర్: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ 23వ వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఎదుర్కోళ్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం)సత్యనారాయణ, అధికారులు డి.వెంకటేశ్వర్‌రావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవర బోనాలు

భీమారం: మండల కేంద్రంలోని శ్రీమహాలక్ష్మి దేవాలయంలో సోమవారం లక్ష్మీదేవరకు భక్తులు బోనాలు సమర్పించారు. ఉపావాస్య దీక్షతో కుటుంబాలతో సహా ఆలయానికి తరలివచ్చిన భక్తులు బెల్లం అన్నంతో తయారు చేసిన ప్రసాదంతో బోనాలు తీసుకొని దేవాలయం చుట్టూ ప్రదిక్షనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు ఆలయ మండపంలో పట్నాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు.



ప్రజావాణికి స్పందన అంతంతే..!



భీమారం: మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

చెన్నూర్‌రూరల్: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా ఒక్క ఫిర్యాదు మాత్రమే వచ్చింది. మండల ప్రత్యేకాధికారి కృష్ణ, ఎంపీడీవో టి.శ్రీనివాస్, ఏవో కవిత, ఈజీఎస్ ఏపీవో గంగాభవాణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భీమారం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

వేమనపల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో బాపు ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎలాంటి దరఖాస్తులు రాలేదు. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ బెడ్రూంలు కేటాయించాలి

మందమర్రిరూరల్: ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకే కేటాయించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధికి అధికారులు చొరవచూపాలి



పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కోటపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ మంత్రి సురేఖ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి హాజరై మండల అభివృద్ధిలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు రైతుబంధు, రైతుబీమా కోల్పోవాల్సి వస్తుందని ఎంపీటీసీ జేక శేఖర్ సభ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు ఇష్టారీతినా పట్టాలు చేయడంతో ఇలాంటి ఇబ్బందులు తలెత్తున్నాయని ఆరోపించారు. లింగన్నపేటలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని బీసీ కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని అధికారులను సభ్యులు నిలదీశారు. ఉపాధ్యాయులు, రేషన్‌డీలర్లు సమయపాలన పాటించడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ సునీల్‌కుమార్, ఏఈవో రాజుకుమార్, ఏపీఎం రాజన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. మండలంలోని ముల్కల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. భోజనం సరిగాలేదని, ఇంటి నుంచి టిఫిన్లు తెచ్చుకుంటున్నట్లు తెలిపారన్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షించి లోపాలు గుర్తించాలని డిమాండ్ చేశారు. సన్నబియ్యం సరఫరా చేసి మధ్యాహ్న భోజనం పథకం లక్ష్యం చేరుకునేలా చూడాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

దండేపల్లి: మండలంలోని పెద్దపేటకు చెందిన పలువురు సోమవారం ఎమ్మెల్యే దివాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కంటి వెలుగు ప్రారంభం

చెన్నూర్: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో గల ఆర్యవైశ్య భవన్‌లో సోమవారం రెండో విడుత కంటి వెలుగును మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ప్రారంభించారు.

నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా చేపడుతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి రాజేశ్వరీ, గోమాస ప్రకాష్ ఆరోపించారు. రోడ్డు నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు.

వంటగ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన

పాతమంచిర్యాల: పెంచిన వంటగ్యాస్ ధరలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు స్థానిక ఐబీ చౌరస్తాలో నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

కమిటీ ఎన్నిక

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కేంద్ర కమిటీని భూపాలపల్లిలో ఆదివారం జరిగిన రెండో మహా సభలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వీ.సీతారామయ్య, అధ్యక్షుడిగా అక్బర్ అలీలను ఎన్నిక చేయగా, శ్రీరాంపూర్ నుంచి ఇందులో ఉపాధ్యక్షులు ముస్కె సమ్మయ్య, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శిగా అఫ్రోజ్‌ఖాన్‌లు ఎన్నికయ్యారు.

మారుతినగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా తోట శ్రీనివాస్



లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన తోట శ్రీనివాస్

మంచిర్యాలటౌన్: జిల్లాలో నూతనంగా ఏర్పడిన మారుతినగర్ లయన్స్ క్లబ్ మొదటి కార్యవర్గాన్ని మంచిర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల ముఖేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ దేశభక్తి పేద ప్రజలకు సేవ చేసేందుకు ముందు వరుసలో ఉంటుందని, కరోనా లాంటి కష్ట కాలంలో, గోదావరి నది వరదలు వచ్చినప్పుడు లయన్స్ క్లబ్ సభ్యులు ముందుండి సేవ చేశారని సభ్యులు తెలిపారు. మారుతినగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా తోట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్రం తిరుపతి, కోశాధికారిగా వంశీకృష్ణ, కార్యదర్శులుగా కర్రె లచ్చన్న, ఎస్‌డీ అన్వర్, సభ్యులుగా విజేందర్, రామగిరి శ్రీపతి, కనకస్వామి, తోట శ్రీనివాస్ పవన్, శ్రీవాణితో పాటు 25మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ద్వారా సేవ చేసే అవకాశం కల్పించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు కుట్టు మిషిన్లు, వీల్ చైర్స్, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమానికి పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ చిదుర సురేష్, వైస్ డిస్ట్రిక్ గవర్నర్ హనుమండ్ల రాజిరెడ్డి, గవర్నర్ క్యాబినెట్ సెక్రటరీ నారాయణ రావు, రీజనల్ చైర్‌పర్సన్ చంద్రమోహన్, ప్రోగ్రాం చైర్మన్ సూర్యనారాయణ, ఆకుల స్వామి, వివేక్‌పటేల్ పాల్గొన్నారు.

'బీజేపీ బలోపేతానికి పాటుపడాలి'



విష్ణువర్ధన్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలని బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ ప్రభారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బెల్లంపల్లిలో సోమవారం సశక్తి కరన్ అభియాన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ విజయం సాధించడానికి అనుకూలమైన పరిస్థితులున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. అనంతరం సీనియర్ నాయకులకు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, ప్రభారి సుదర్శన్ గౌడ్, గోవర్ధన్, అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు కొయ్యల ఏమాజీ, కృష్ణదేవరాయలు, సంతోష్, రాజులాల్ యాదవ్, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

'రక్తదానం చేసి ప్రాణదాతలు కండి'



భీమిని: రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా మారాలని ఆర్డీవో శ్యామలాదేవి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం రెవెన్యూ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 75మంది రక్తదాతలు హాజరై రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. యువత రక్తదానానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్‌గుప్తా, ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో సబ్దర్‌అలీ, ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాల సభ్యుడు కాసర్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సోమవారం రూ.51,116 విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం నిర్వహించారు.



బెల్లంపల్లి: చేతులకు రంగద్దుకుంటున్న చిన్నారులు



మంచిర్యాలఅర్బన్: రంగులు పూసుకుంటున్న చిన్నారులు



మంచిర్యాలటౌన్: ఎన్టీఆర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో..

పాఠశాలల్లో ముందస్తు హోలీ వేడుకలు

జన్నారం/బెల్లంపల్లి/మంచిర్యాలఅర్బన్/మంచిర్యాలటౌన్: హోలీ పండుగను పురస్కరించుకుని పాఠశాలల్లో, అంగన్‌వాడీకేంద్రాల్లో సోమవారం ముందస్తుగా హోలీ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, చిన్నారులు, ఉపాధ్యాయులు వేడుకల్లో పాల్గొన్నారు. ప్రకృతిలోని వర్ణాలతో కూడిన రంగులను ఒకరికొకరు పూసుకున్నారు. ముద్దులొలికే బాలబాలికలు రంగులు చల్లుకోవడానికి పోటీ పడ్డారు. ఉత్సాహంతో చేతులకు రంగును అద్దుకుని ముఖానికి రాయడానికి ఒకరి వెంట ఒకరు పరుగులు తీస్తూ సంబురంగా గడిపారు. కొన్నిచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను ఆకట్టుకున్నాయి. జన్నారం మండలంలోని వివేకానంద, స్లేట్ హైస్కూల్, లిటిల్ హార్ట్స్ ఉన్నత పాఠశాలల్లో, బెల్లంపల్లిలోని లోటస్ పాఠశాలలో, మంచిర్యాలలోని ఆర్‌బీహెచ్‌వీ స్కూల్లో, జిల్లాకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.



జన్నారం: రంగులు పూసుకుంటున్న చిన్నారులు